క్లుప్తంగా

పనికి రాని వస్తువులను వినియోగంలోకి తీసుకురావాలి

మహబూబాబాద్: పనికి రాని వస్తువులను కూడా వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ టి.ప్రసన్నరాణి అన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా వేస్ట్ టు వండర్ ఆర్పీలు తయారు చేసిన పలు అలంకరణ వస్తువులను ప్రదర్శించారు. కార్యక్రమంలో డీఎంసీ విజయ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీహరి, పర్యావరణ అధికారి గుజ్జు క్రాంతి, ఆర్పీ జహీరా పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

మహబూబాబాద్: ప్రతి కార్మికుడు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కమిషనర్ ప్రసన్నరాణి, డీఎంసీ విజయ, హెచ్ఈఓ రామకృష్ణ పాల్గొన్నారు.

‘108’లో ప్రసవం



నెల్లికుదురు: మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన గొడుగు దివ్య పురిటి నొప్పులు వస్తుండడంతో 108 వాహనానికి సమాచారం అందించారు. దివ్యను మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా కేసముద్రం మండల తిమ్మంపేట పరిధిలోకి రాగానే వాహనం ఈఎంటీ వీరన్న, పైలెట్ రమాకాంత్‌లు దివ్యకు పురుడు పోశారు. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు.

వృద్ధుల దినోత్సవం



కేసముద్రం: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నర్సింహులగూడెం జీపీ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అమ్మమ్మలు, నానమ్మలను, తాతయ్యలను పాఠశాలకు ఆహ్వానించి పూలతో స్వాగతం పలికారు. అనంతరం వారి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. హెచ్ఎం కొడిపాక రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ప్రగతి



తొర్రూరు రూరల్: సీఎం కేసీఆర్ పాలనాదక్షతతో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని హరిపిరాల, సోమారపుకుంట తండాలకు కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం హన్మకొండలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రావుల మమతారెడ్డి, యాకమ్మ పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట

దంతాలపల్లి: రాష్ట్ర సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దగాని సోమయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం రూ.9లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. మోదీ నిధులతోనే రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యావర్గ సభ్యులు ప్రభాస్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, అసెంబ్లీ కన్వీనర్ పూర్ణచందర్‌రెడ్డి, రాణిరెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతో గుర్తింపు

మహబూబాబాద్ రూరల్: ఉద్యోగులు తమ విధి నిర్వహణ సమయంలో అందించిన సేవల ఆధారంగా మంచి గుర్తింపు వస్తుందని ఏఎంసీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ అన్నారు. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో వాచ్ ఉమెన్ గా పనిచేసిన ఆంగోత్ అచ్చాలి ఉద్యోగ విరమణ అభినందన సభ శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.వెంకట్ రెడ్డి, ఏఎంసీ పాలకవర్గ సభ్యులు కత్తుల ఎలేందర్, బొంత వెంకన్న, ధరావత్ బాలు, కలకోట రాము, మార్కెట్ కార్యదర్శి ఎండి.షంషీర్, రాష్ట్ర మార్కెట్ కమిటీ సెంట్రల్ ఫోరం ఉపాధ్యక్షులు పి.అశోక్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

గూడూరు: ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మండలంలోని శనివారం దుబ్బగూడెం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తేజావత్ రవి, ఉపాధ్యక్షుడు మక్కిడి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి దారావత్ సుందర్, యూత్ అధ్యక్షుడుగా బానోతు రాజేష్, కార్యదర్శి భూక్య రవిని ఎన్నుకున్నారు.

గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● ఎమ్మెల్యే సీతక్క

కొత్తగూడ: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క కార్యకర్తలకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తనపై కక్ష్య సాధింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలకు సీడీఎఫ్ నిధులు విడుదల చేస్తూ ములుగు నియోజకవర్గానికి మాత్రం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్డుపడుతోందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం అన్నారు. అనంతరం రేణ్యతండా, చంద్రు తండాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయ, నాయకులు సారయ్య, మొగిళి, రూప్‌సింగ్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



కొత్తగూడ: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

పట్టాలను పునరుద్ధరించాలి

కొత్తగూడ మండలంలో 1/70 చట్టం కంటే ముందు ఉన్న గిరిజనేతరుల పట్టాలను బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రద్దు చేసిందని వాటిని వెంటనే పునరుద్ధరించాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గిరిజనేతర సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ రమాదేవికి శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయ, గిరిజనేతర సంఘం నాయకులు కర్ర జనార్దన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విజయ్, రాంరెడ్డి, వీరన్న, సాంబరెడ్డి పాల్గొన్నారు.

గంగారం: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ గ్రంథాలయానికి పుస్తకాలను, ఫర్నిచర్‌ను జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గ్రంథాలయాన్ని సీతక్క శనివారం ప్రారంభించారు. అనంతరం జేడీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ కన్వీనర్ కవితారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల మృతిచెందిన ఏఎస్సై శోభన్ కుటుంబాన్ని సీతక్క పరామర్శించారు. పలు పార్టీలకు చెందిన నాయకులు సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణరెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ రూప్‌సింగ్, మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, ఎంపీపీలు విజయ రూప్‌సింగ్, జెడ్పీటీసీలు ఈసం రమ సురేష్, పుల్సం పుష్పలత శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయం

● ఎమ్మెల్యే రెడ్యానాయక్

దంతాలపల్లి: మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. మండలంలోని దాట్ల గ్రామం నుంచి మరిపెడ మండలంలోని రాంపురం వరకు రూ.3కోట్ల నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బీరిశెట్టిగూడెం, రేపోని గ్రామాల మధ్య ఎస్ఆర్ఎస్పీ కెనాల్‌పై కోటి రూపాయలతో మంజూరైన బ్రిడ్జి నిర్మాణ పనులకు, దంతాలపల్లి మండల కేంద్రంలో సమారు రూ.90లక్షల నిధులతో మంజూరైన బీటీ రోడ్డు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పెద్దముప్పారం గ్రామం సమీపాన గల పాలేరు వాగుపై వంతెన నిర్మాణం కోసం దోనకొండ గ్రామంలో గ్రామపంచాయతీ భవనం కోసం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ ఓలాద్రి ఉమా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, సహకార సంఘం చైర్మన్ రాము, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

ఎమ్మెల్యేకు వినతి

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం కొత్తపల్లి గ్రామస్తులు సర్పంచ్ బొబ్బిలి వెంకన్న ఆధ్వర్యంలో మా గ్రామాన్ని డోర్నకల్ నియోజకవర్గంలో కలపాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

మహబూబాబాద్ రూరల్: బొబ్బ వైరస్ సోకిన మిర్చి తోటలను తక్షణమే వ్యవసాయ అధికారులు సందర్శించి మిర్చి రైతులను ఆదుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారధి డిమాండ్ చేశారు. మండలంలోని దామ్య తండా గ్రామంలో బొబ్బ వైరస్ సోకిన మిర్చి తోటలను సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో శనివారం సందర్శించారు. కార్యక్రమంలో కట్లోజు పాండురంగాచారి, తండా సందీప్, భానోత్ లింగ్యా నాయక్, తండా సతీష్, తేజావత్ వినయ్, అనిల్, రైతులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: వైరస్ సోకిన మిరప మొక్కను చూపుతున్న నాయకులు

మిరపకు ‘జెమిని మొజాయిక్ వైరస్’

కురవి: మిర్చి పంటకు జెమిని మొజాయిక్ వైరస్ సోకిందని ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రాంబాబు సూచించారు. శనివారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) క్లస్టర్ రైతు వేదికలో మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మిరప సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మిరప పంటలను పరిశీలించారు.

రైల్వే గేటు మూసివేత

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని రైల్వే గేటు ఐదు రోజులపాటు మూసివేస్తారని రైల్వేస్టేషన్ పర్యవేక్షకులు కనకరాజు శనివారం తెలిపారు. రైల్వేగేటు మరమ్మతు పనులలో భాగంగా ఈనెల 3 నుంచి 7 వరకు బంద్ ఉంటుందన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

దంతాలపల్లి: మండలం నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్‌కి మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాల విద్యార్థులు జ్యోత్స్న, విహారిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం వేణు మాధవరెడ్డి శనివారం తెలిపారు.

విద్యా సామర్థ్యాలు పెంచాలి

గూడూరు: విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందిస్తూ, ఉన్నత శ్రేణిలో రాణించేలా విద్యా సామర్థ్యాలు పెంచాలని ఏఎంఓ అండ్ సీఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని ఎంపీయూపీఎస్‌ను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. పాఠశాల పరిసర ప్రాంతాన్ని పరిశీలించి పరిశుభ్రతపై సూచనలు చేశారు.

‘స్వచ్ఛతా హీ సేవా’ ర్యాలీ

డోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బోరగళ్ల శరత్, మెప్మా ప్రతినిధులు ఉపేంద్ర, నాజియా, విమల, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

వంటావార్పుతో అంగన్‌వాడీల నిరసన



గార్ల: నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

గార్ల/నెల్లికుదురు: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ శనివారం గార్ల నెహ్రూసెంటర్‌లో అంగన్వాడీలు వంటావార్పు చేపట్టి నిరసన తెలిపారు. ఈ సమ్మెను ఉద్దేశించి అంగన్‌వాడీల సంఘం రాష్ట్ర నాయకురాలు జి.సరోజ మాట్లాడారు. సమ్మెలో అంగన్‌వాడీ కార్యకర్త శ్రీలక్ష్మి ఎండకు కళ్లుతిరిగి కింద పడిపోవడంతో ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో సంపూర్ణ, స్నేహబిందు, నీలాదేవి, పద్మ, సుజాత, సరిత, కృష్ణకుమారి పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై ఆందోళన

బయ్యారం: గ్రామపంచాయతీ నిధులను అక్రమంగా కాజేసిన పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలని మండలంలోని నారాయణపురం పంచాయతీ పాలకవర్గసభ్యులు శనివారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. సర్పంచ్ మాధవి, ఉపసర్పంచ్ కొమరయ్య మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చిన నిధులను కార్యదర్శి రమేష్ దుర్వినియోగం చేశాడన్నారు. అనంతరం ఎంపీడీఓ కు వినతిపత్రంను అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు బాలయ్య, మంగ, యశోద, మల్లేశ్వరి, జగదీశ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మరిపెడ రూరల్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ అన్నారు. మండల కేంద్రంలోని సురేందర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ ప్రతినిధులకు సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు దాసరి కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, కిసాన్ పరివార్ నాయకుడు నానావత్ భూపాల్‌నాయక్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

జీఓ 2 రద్దు చేయాలని నిరసన



నిరసనలో పాల్గొన్న బాధ్యులు

మహబూబాబాద్ అర్బన్: ఉపాధ్యాయ ప్రమోషన్ల విషయంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు ఆడక్యసీతో తీవ్రంగా నష్టపోతున్నారని, జీఓ నంబర్ 2ను తక్షణమే రద్దు చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ఐక్య వేదిక రాష్ట్ర బాధ్యులు పార్నంది రామయ్య అన్నారు. జిల్లా కేంద్రలో డీఈఓ కార్యాలయం ఎదుట ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్, ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వీరు నాయక్, కిషన్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, జిల్లా నాయకులు, మంగు నాయక్, నాగేశ్వరరావు, మేరి, వరలక్ష్మి, నిర్మల, హైమావతి, రవీందర్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

తొర్రూరు: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్సై జగదీష్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బాలికల భద్రత-సైబర్ నేరాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ జి. జయశ్రీ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఎస్సై మాట్లాడారు. వ్యక్తిగత వివరాలు, ఫొటోలు స్టేటస్‌లో పెట్టుకోవద్దని, అవి గోప్యతకు భంగం కలిగిస్తాయన్నారు. బాలికలు, మహిళల భద్రతకు పోలీస్ రక్షణ కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సాయికిరణ్, హైమ, భజ్యాలాల్, రామచంద్రు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

కురవి: ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ గుగులోత్ పద్మావతి రవినాయక్ అన్నారు. శనివారం మండలంలోని నేరడ శివారు ఎల్కచెట్టు తండా జీపీ పరిధిలోని భద్రు తండాలో రూ.5లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో గుగులోత్ రవినాయక్, సర్పంచ్ తేజావత్ అమిరీబాయి పాల్గొన్నారు. అలాగే కంచర్లగూడెం తండా జీపీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బజ్జూరి పిచ్చిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి భద్రునాయక్ పాల్గొన్నారు.

సమ్మెకు సీఐటీయూ నాయకుల మద్దతు

డోర్నకల్/కురవి/నెల్లికుదురు/కేసముద్రం: మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు మున్సిపల్ కార్మికులు, సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంపూర్ణ, స్నేహబిందు, సీఐటీయూ మండల కార్యదర్శులు, మల్లేశం, సైదులు, జయరాజు, సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, మధ్యాహ్న భోజన కార్మికులు సువర్ణ, గోపమ్మ, లక్ష్మీ, రాధిక, మంగరమణ, కల్యాణి, తారమ్మ, శోభ, శ్రీలత, శోభ, సుగుణ, నీలక్క, భాగలక్ష్మీ పాల్గొన్నారు.



డోర్నకల్: సమ్మె చేస్తున్న కార్మికులు

సంక్షిప్త సమాచారం

మహాసభలను జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) 8వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర నాయకులు పైండ్ల యాకయ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మహాసభల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. అక్టోబర్ 12, 13వ తేదీలలో జిల్లా కేంద్రంలోని పేరాల లక్ష్మీకట్టయ్య ఫంక్షన్‌హాల్‌లో సభలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం కోశాధికారి కొత్తపల్లి రవి, సహాయ కార్యదర్శి సూర్యం, పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగయ్య, అనిల్, శ్రీనివాస రావు, పరశురాములు పాల్గొన్నారు.

పీహెచ్‌డీలో ఆల్ ఇండియా సెకండ్ ర్యాంక్



మరిపెడ రూరల్: మరిపెడ మండలం వీరారం గ్రామ పంచాయతీ పరిధిలోని అజ్మీర తండాకు చెందిన అజ్మీర సంగీతకు పీహెచ్‌డీలో ఆల్ ఇండియా సెకండ్ ర్యాంక్ సాధించింది. జనరల్ కేటగిరిలో 42వ ర్యాంక్ దక్కింది.

శ్రీనివాస్‌కు డాక్టరేట్



మరిపెడ రూరల్: మరిపెడ మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ లెక్చరర్‌గా పనిచేస్తున్న కె.శ్రీనివాస్‌కు స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ విధానంలో ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జి డిజిటల్ యునివర్సిటీ యూఎస్ వారి గౌరవ డాక్టరేట్ దక్కింది. శనివారం కళాశాల అధ్యాపకులు సన్మానించారు.

‘ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ’

నెల్లికుదురు: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉపేందర్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ శేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

జీఓ 142ను రద్దు చేయాలి

మహబూబాబాద్: జీఓ 142ను వెంటనే రద్దు చేయాలని టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నాగబ్రహ్మాచారి, రామకృష్ణ, కృష్ణార్జున రావు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి శూన్యం

గూడూరు: తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. మండలంలోని నాయకపల్లి, తీగలవేణి గ్రామాల్లో శనివారం పల్లెపల్లెకు బీజేపీ-ఇంటింటికీ హుస్సేన్‌నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్రను కొనసాగించారు. కార్యక్రమంలో కొమురయ్య గౌడ్, మోతీలాల్‌నాయక్, శ్రీనివాస్, వెంకన్న, రాంబాబు, కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మరిపెడ రూరల్: విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు అన్నారు. కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త దారం నాగేశ్వరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబపాలనకు చరమగీతం పాడాలి

డోర్నకల్: బీఆర్ఎస్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ నెహ్రూనాయక్ కోరారు. బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తరువాత కేసీఆర్ కుటుంబానికే లబ్ధి చేకూరిందన్నారు. సమావేశంలో మండల, పట్టణ అధ్యక్షులు బాసాని నాగేశ్వర్‌రావు, దేవా, గణేష్‌నాయక్, రెహమాన్ పాల్గొన్నారు.

రైళ్లను పునరుద్ధరించాలని వినతి

కేసముద్రం: కరోనా సమయంలో కేసముద్రం రైల్వేస్టేషన్‌లో రద్దయిన పలు రైళ్లను తిరిగి పునరుద్ధరించాలంటూ శనివారం మండల కేంద్రంలోని స్థానిక రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మాస్టర్‌కు సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, కిషన్, వెంకన్న పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ చేయాలి

కేసముద్రం: మండలంలోని అన్ని గ్రామాల్లో దోమల మందు పిచికారీ చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బిచ్చనాయక్, ఈసు, శ్రీను, బాల వెంకటేష్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

కురవి: నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జిల్లా కోశాధికారి శ్యామ్‌సుందర్‌శర్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బూత్ స్థాయి సమావేశం మండల అధ్యక్షుడు బుడిగె భద్రసేనాగౌడ్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, మధుగౌడ్, సుమన్, రామకృష్ణ పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

పెద్దవంగర: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సర్పంచ్ చింతల భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని చిట్యాల, గంట్లకుంట గ్రామాల్లోని చెరువుల్లో చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు సుదర్శన్, ముదిరాజ్‌లు శ్రీధర్, వెంకన్న, యాకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విస్సంపల్లిలో ‘మేరి మాటి-మేరి దేశ్’



చిన్నగూడూరు: దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలకు గుర్తుగా తపాలా శాఖ ఆధ్వర్యంలో మేరి మాటి-మేరి దేశ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. అమృత కలశయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ విద్యులత, ఉపసర్పంచ్ మురళి, మంగపతిరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

టిఫిన్ బాక్సులతో విద్యార్థినులు



డోర్నకల్: చాలా కాలం తరువాత విద్యార్థుల చేతుల్లో టిఫిన్ బాక్సులు కనిపించాయి. మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె బాట పట్టడంతో ఇంటి నుంచి టిఫిన్ తెచ్చుకుంటున్నారు.

పోలీస్ క్వార్టర్స్‌లో గణేశ్ ఉత్సవాలు

కేసముద్రం: మండల కేంద్రంలోని పోలీస్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాన్ని శనివారం రాత్రి ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో డీఎస్పీ సత్యనారాయణరావు, రూరల్ సీఐ రమేష్, ఎస్సైలు తిరుపతి, రాంచరణ్, ఎస్సై గోపి పాల్గొన్నారు. పోలీస్ అధికారులు నృత్యాలు చేసి సందడి చేశారు.

బాలింత ప్రాణానికి ఖరీదు?

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శనివారం బాలింత మృతి చెందింది. జిల్లాలోని ఓ మండల కేంద్రానికి చెందిన గర్భిణిని రెండో కాన్పు కోసం ఈనెల 28న ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. శనివారం మగశిశువుకు జన్మనిచ్చిన తర్వాత బాలింత మృతి చెందింది. కాగా, ఇరువర్గాలు ప్రాణానికి ఖరీదు కట్టేందుకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

జోనల్‌స్థాయి క్రీడాపోటీలు

కేసముద్రం: కేసముద్రంవిలేజ్ జెడ్పీహెచ్ఎస్‌లో 67వ ఎస్‌జీఎఫ్ఐ జోనల్‌స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను శనివారం నిర్వహించారు. హెచ్ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేయగా, ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీ జ్యోతి క్రీడల జెండాను ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ జోన్ సెక్రటరీ రామయ్య, పీడీ నాగయ్య, పీఈటీలు శ్రీను, రాజేందర్, ఐలయ్య, బిక్షపతి, కిషన్ పాల్గొన్నారు.

పారదర్శకత పాటించాలి

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పదోన్నతులు అనివార్యమని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రమోషన్లు, బదిలీలు చేపట్టే క్రమంలో పారదర్శకతను పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సైదుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు బలాష్టి రమేష్, జిల్లా బాధ్యులు ఐలయ్య, శ్రీనివాస్, ఉపేందర్, విద్యాసాగర్, మంజుభార్గవి, అనిత పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి

తొర్రూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ తెలిపారు. శనివారం మండలంలోని వెలికట్టలో బీజేపీ ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్ పాల్గొన్నారు.

వైద్యవృత్తికి పేరు తీసుకురావాలి



మహబూబాబాద్ అర్బన్: వైద్యవృత్తికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఆర్.సన్యాసయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని గంగపుత్ర సంఘం భవనంలో శనివారం శ్రీ చైతన్య ఒకేషనల్, ఎస్‌బీఎస్ఆర్ పారా మెడికల్ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సన్యాసయ్య హాజరై మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు త్వరగా స్థిరపడడానికి పారా మెడికల్ వృత్తి చాలా ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, డైరెక్టర్ ఇనపనూరి పుల్లారావు, అధ్యాపకులు తిరుమలేష్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, నాగరాజు, కవిత, కళావతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.